మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఆర్డీఎస్ కాలువకు నీళ్లు..

**కాల్వ లిఫ్టు ద్వారా నీటిని వదిలిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**

**త్వరలోనే తుమ్మిళ్ళ పూర్తి ఆయకట్టు రైతులకు ప్రయోజనం**



లిఫ్టును ఆన్ చేసి నీటిని వదులుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఆయిజ జులై 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిందనూరు గ్రామ సమీపంలో శనివారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి కాల్వ లిఫ్టును పైకెత్తి నీటిని వదిలారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు రైతులకు జీవనాధాకమైన ఆర్డీఎస్ కాల్వకు నీళ్ల వదలడం ఆర్డీఎస్ ఆయకట్టు రైతలకు ఎంతో శుభ పరిణామం ఉన్నారు .వర్షాకాలం సమీపించడంతో ఎగువన భారీ వర్షాలు పడడం తుంగభద్ర నదికి వరద రావడం దీంతో ఆర్డీఎస్‌కు కాల్వకు నీళ్ల రావడం రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటలు వేసుకునేందుకు ఈ నీరు ఎంత ఉపయోగపడు తుంది అన్నారు .నియోజకవర్గ రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకు నేందుకు ఈనీరు ఎంత ఉపయోగపడుతుంది అన్నారు .నియోజకవర్గ రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకునేందుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో త్వరలోనే ఆర్డీఎస్ పూర్తిస్థాయి ఆయకట్టు వరకు నిరందిం చుందుకు తాము కృషి చేస్తామన్నారు ఇప్పటికే తుమ్మిళ్ల ఇరిగేషన్‌లో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను పూర్తి చేసేందుకు అధిష్టానంతో చర్చలు జరిపినట్లు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడికొండ లక్ష్మీ కాంతారావు ,మాజీ ఆర్డీఎస్ చైర్మన్ సీతారామరెడ్డి ,మాజీ సర్పంచ్ దొడ్డప్ప ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయన్న , మండల కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆర్డీఎస్ ఆయకట్టు రైతులకు పాల్గొన్నారు.

# సీఎం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ



ఎమ్మెల్యేతో భద్రత ఏర్పాట్లపై చర్చిస్తున్న ఐజీ సత్యనారాయణ

**వెల్దండ, జూలై 27 ప్రభాతవార్త:** మండలంలోని కొట్ర చౌరస్తా వద్ద మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ ప్రారంభోత్సవానికి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఆవిష్కరణ వేడుక కార్యక్రమాల్లో సీఎం భద్రత ఏర్పాట్లను ఐజీ సత్యనారాయణ, డీఐజీ చౌహన్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు, సలహాలను ఐజీ సత్యనారాయణ అందించారు. పరిసర ప్రాంతాలను బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పరిశీలించారు.

# నేడు కల్వకుర్తికి సీఎం రేవంత్‌రెడ్డి

- కల్వకుర్తిలో బహిరంగ సభ
- వెల్దండ కొట్రలో ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, అధికార యంత్రాంగం



**మహబూబ్‌నగర్ బ్యూరో,నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గానికి రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా అధికారం యంత్రాంగంతోపాటు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కొట్ర చౌరస్తా వద్ద మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ ప్రారంభోత్సవానికి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనుండడంతో సీఎం భద్రత ఏర్పాట్లను ఐజీ సత్యనారాయణ, డీఐజీ చౌహన్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు, సలహాలను ఐజీ సత్యనారాయణ అందించారు. పరిసర ప్రాంతాలను బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పరిశీలించారు. సీఎం పర్యటనలో అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ ప్రారంభం, కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.

**సీఎం పర్యటన షెడ్యూల్**

- మధ్యాహ్నం 3.10గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా కల్వకుర్తి బయలుదేరుతారు
- మధ్యాహ్నం 4గంటలకు కల్వకుర్తిలో బహిరంగ సభలో పాల్గొంటారు
- సాయంత్రం 5గంటలకు కొట్ర చేరుకుంటారు.
- సాయంత్రం 5.10గంటలకు జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ
- సాయంత్రం 5.30కొట్ర నుంచి రంగారెడ్డి జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రోడ్డు మార్గాన వెళ్తారు.





# కృష్ణమ్మ ఉగ్రరూపం..

- నిండుకుండలను తలపిస్తున్న జలాశయాలు
- శ్రీశైలానికి భారీగా చేరుతున్న వరద
- 867అడుగులకు చేరిన డ్యాం
- జూరాల నుంచి 44గేట్ల ద్వారా దిగువకు..



**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 27, ప్రభాతవార్త :** కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతున్నది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తుండడంతో ప్రాజెక్టులక జలకళ సంతరించుకోవడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.

**ప్రియదర్శిని జూరాలకు..**

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. శనివారం 3,10,000 క్యూసెక్కుల వరద డ్యాంకు చేరగా 44గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 313619 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 18వేల471క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 7.627టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు,లిఫ్ట్ -2750, నెట్టెంపాడు -మిగతా2లో..

## ఎంవిఎస్ కళాశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ ..

**పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి..**

**ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని తీసుకోవాలి**

**మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**



ఎంవిఎస్ కళాశాలలో విద్యార్థులతో కలిసి చెత్తను తొలగించి శభ్రం చేస్తున్న సేకరిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 27 ప్రభాతవార్త :** వర్షాకాల నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు ఆరోగ్యకరమైన వేడి ఆహారాన్ని తీసుకోవాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సూచించారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవిఎస్ కళాశాలలో చెత్తను తొలగించి శుభ్రంచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శుభ్రపరిచి దుస్తులనే ధరించాలని, రోడ్ల పక్కల చిరుతిండ్లు వీలైనంత ఎక్కువగా తగ్గించుకోవాలని -మిగతా3లో..

## సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ బదావత్ సంతోష్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కల్వకుర్తి, జూలై 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటనలో అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 28న కల్వకుర్తి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ ప్రారంభం, కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కలో నిర్వహిస్తున్న బహిరంగ సభ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులు అప్పగించిన విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడ చిన్న పొరపాటు కూడా తలెత్తరాదని సూచించారు. హెలిప్యాడ్ ప్రదేశంలో విధులు నిర్వహించే అధికారి పూర్తి సమన్వయ -మిగతా3లో..

## కల్తీ మసాలాలు.. కాలం చెల్లిన సరుకులు !

- నిబంధనలు అతిక్రమిస్తున్న పలు హోటళ్లు, బేకరీలు
- కాలం చెల్లిన సరుకులతో దర్జాగా వ్యాపారం
- అభిరుచి రెస్టారెంట్, అక్షయ రెస్టారెంట్, మంజునాథ బేకరీ, వెనీలా మిల్క్ సెంటర్‌లో అధికారుల విస్తృత తనిఖీలు..
- ఆకస్మిక దాడుల్లో బెంబేలెత్తే నిజాలు..విస్తూపోతున్న ప్రజలు..
- ఓనర్లకు నోటీసులు, జరిమానా విధించిన అధికారులు





హోటల్‌లో 9.04.2024తో కాలం చెల్లిన డాల్డా ప్యాకెట్‌ను గుర్తించిన అధికారులు

**వనపర్తి ప్రతినిధి జులై 27 ప్రభాత వార్త :** వనపర్తి జిల్లాలో నివసిస్తున్న పట్టణ ప్రజలకు ఆహార ప్రియులకు, బిర్యానీ లవర్స్ కు అలర్ట్. వారం మొత్తం కష్టపడి వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి ఏదైనా రెస్టారెంట్లకు, హోటళ్లకు వెళ్లి తింటున్నారా? పేరొందిన రెస్టారెంట్లకు వెళ్లి కూర్చొని వేడి బిర్యానీ, దానికి తగ్గట్టుగా చికెన్ లాలీపప్స్...చికెన్ 65, చికెన్ కబాబ్స్ తింటున్నారా? అయితే జాగ్రత్త ..మీరు లొట్టలేసుకుంటూ లాగించే ఆహార పదార్థాలు వారాల కొద్దీ నిల్వ ఉంచి మీకు పెడుతున్నారంటే నమ్మక తప్పదు. వనపర్తి పట్టణంలోని చాలా మందిలో తమ ఇంటికి ఫ్రెండ్స్ కానీ బంధువులు కానీ వచ్చినప్పుడు రొటీన్‌కు భిన్నంగా హోటళ్ల వైపు మొగ్గు చూపుతుంటాం. ఎందుకంటే పది రూపాయలు ఎక్కువైనా సరే ఫుడ్ రుచితో పాటు శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు కూడా పాటిస్తారని అందులో తింటే ఆరోగ్యానికి పెద్దగా ప్రమాదం ఉండదన్న గట్టి నమ్మకం అయితే ఆ గట్టి నమ్మకం కాస్త ఇప్పుడు గుడ్డినమ్మకమని ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో తేలిపోయింది.

**భయంకరమైన నిజాలు బట్టబయలు..**

రుచికి,శుభ్రతకు పెట్టింది పేరు అంటూ ఊదరగొట్టే పెద్ద పెద్ద పేరు మోసిన హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లలో బండారాలు బయటపడుతున్నాయి. కుళ్లిపోయిన మాంసం, ఎక్స్ పైరీ డేట్ దాటిన ప్రొడక్ట్, కల్తీ మసాలాలు, ఏ మాత్రం నాణ్యత లేని పదార్థాలను వాడటమే కాక, అపరిశుభ్రత వాతావరణంలో ఆహారాన్ని సిద్ధం చేస్తున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ రూల్స్ కూడా సరిగా పాటించడం లేదని అధికారులు వెల్లడించారు. ఇలాంటి పరిస్థితులు ఒకటో, రెండో రెస్టారెంట్లలో కాదండోయ్...వనపర్తి లో ఫేమస్ అయిన చాలా హోటళ్లలో ఇదే సీన్ కనిపించడం ఆందోళనకరం.

**ఫుడ్ సేఫ్టీ దాడుల్లో విస్తుపోయే నిజాలు**

వనపర్తి పట్టణంలో లక్ష పైగా జనాభా దాదాపు 12 నుంచి 14 వరకు హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయిల్ నుంచి మొదలు ఉప్పు వరకు నిర్వాహకులు నాణ్యమైన వాటిని వినియోగించి క్వాలిటి ఫుడ్ ను అందించాలి. ఫుడ్ సేఫ్టీ అధికారుల, హెల్త్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన లైసెన్సులు, వారిచ్చిన నియమ, నిబంధనలను పక్కన పెట్టేసి ధనార్జనే ధ్యేయంగా హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు వ్యాపారాన్ని సాగిస్తున్నారు. వంటగదుల పరిశుభ్రత పాటించడం లేదు.

**బిర్యానీలో కల్తీ మసాలాలు...?**

ఫుడ్ తయారీలో ప్రతిదీ కల్తీ వస్తువులను ప్రోత్సహిస్తున్నారు. పైగా పాచిపోయిన ఆహారాన్ని తిరిగి వేడి చేసి పెడుతున్నారు. మాంసం అయితే రోజుల తరబడి ఫ్రిజ్‌లో పెట్టి దానికి మాసాలాలు -మిగతా3లో..

## ఉట్టి పడుతున్న తేజస్సు..జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహం

- నేడు సీఎం చేతుల మీదుగా ప్రారంభం...
- దేశంలో ఎక్కడ వాడని సాలిడ్ బ్లాక్ స్టోన్‌తో దిమ్మె..
- 1200 కిలోల బరువు గల క్యాంస విగ్రహం
- జైపాల్‌రెడ్డి జంక్షన్‌గా మారబోతున్న కొట్ర చౌరస్తా....



క్యాంస విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, జూలై 27 ప్రభాతవార్త:** మాజీ కేంద్ర మంత్రి వర్యులు, ఉత్తమ పార్లమెంటరీయన్ దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ నిర్మాణ పనులు వెల్దండ మండలం కొట్ర చౌరస్తాలో పూర్తయ్యాయి. నేడు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అట్టహసంగా ప్రారంభం కానుంది.

**క్యాంస విగ్రహంలో ఎన్నో ప్రత్యేకతలు...**

క్యాంస విగ్రహం నిలుపడానికి వాడే దిమ్మె దేశంలో ఎక్కడ వాడని 45 టన్నుల బరువు, ఆరు అడుగుల వెడల్పు, 8 అడుగుల ఎత్తులో సాలిడ్ బ్లాక్ స్టోన్‌ను వినియోగించారు. దిమ్మెకు వాడిన సాలిడ్ బ్లాక్ స్టోన్ ఎన్ని ఏళ్లు గడిచిన ఇలానే ఉంటుంది. విగ్రహన్ని హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ పోటేల్ చేతుల మీదుగా రూపుదిద్దుకుంది. హైదరాబాద్‌లోని బండ్లగూడ స్టూడిలో 8 నెలల పాటు జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహన్ని తయారు చేశారు. క్యాంస విగ్రహం -మిగతా3లో..

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాడలి
- ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు బాగా కురియాలని ఆమె అమ్మవారికి ఆకాంక్షించారు. బోనాలు తెలంగాణ ప్రజలతో మమేకమైన పండుగ అని, న సంస్కృతికి అద్దం పట్టే పండుగ అని ఆషాఢ మాస బోనాల సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులు లాభసాటి సేద్యం చేసేందుకు సూచనలు ఇవ్వాలి

- వనపర్తి పట్టణంలోని పాత మార్కెటింగ్
- గంజిలో గ్రోమోర్ ఫర్టీలైజర్ షాపులు తనిఖీలు...!
- ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందకు చర్యలు తీసుకోవాలి...!
- ఎకరాకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతున్నారు...!



వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



అన్నారం స్కూల్లో రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి జులై 27 ప్రభాతవార్త :** రైతులు ఆధునిక పద్దతులలో లాభసాటి సేద్యం చేసేందుకు ప్రతి రైతుకూ వ్యవసాయ విస్తీర్ణాధికారి సూచనలు ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ గంజిలో గ్రోమోర్ ఫర్టీలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అప్పుడే ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన పాన్‌గల్ మండలం కొత్తపేట గ్రామ రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంత పొలం ఉంది, ఏ పంట వేస్తున్నారు, ఏ రకమైన మందులు వాడుతున్నారు, అని రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అందుకు సమాధానాలను ఇచ్చిన రైతులకు ఇవన్నీ మీకు ఎవరు చెప్పారు? మీ వ్యవసాయ విస్తీర్ణాధికారి మీకు సలహాలు సూచనలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రతి క్లస్టర్ లో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు చేయాలని, ఇదే విషయమై మండల వ్యవసాయ అధికారులు మండల స్థాయి సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎరువుల నిల్వలు, రిజిస్టర్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఉన్న నిల్వలు ఈ పాస్ యాప్‌లో ఉన్న నిల్వలతో -మిగతా3లో..

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న దృశ్యం

**మక్తల్, జులై 27 ప్రభాతవార్త:** సమాజంలో కాలుష్యం ఎక్కువ అవడం వల్ల మానవ జీవనంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా తీసుకోవాలని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం సవిత అన్నారు. మక్తల్ మండలం చిట్యాల పాఠశాల ఆవరణలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి, మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామస్తులకు పచ్చదనం పరిశుభ్రత అంశంపైఅవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విధుర్ కుమార్,రవిందర్‌రెడ్డి, వరలక్ష్మి,గ్రామస్తులుదత్తు,మౌలాలి, మహేష్, అదెప్ప,సుశీలమ్మ,తిరుపతమ్మ, సరోజమ్మ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

● బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 27 ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం అదేవిధంగా కుల గణన చేపట్టకుండా ఎన్నికలు పోవడం లాంటి విషయంలో ప్రభుత్వంపై వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా బిసి ఉద్యమం రావడం ఖాయమని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కుల గణన పూర్తి చేస్తే తెలంగాణ లో బిసి,ఎస్సీ,ఎస్టీ, ముస్లిలు90శాతం ఉన్నారని నిర్ధారణ అవుతుంది. అప్పుడు 4శాతం లేనిరెడ్డి కులం వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజాస్వామ్య విదరుద్ధం అని తేలుతుందన్నారు. కుల గణన లెక్కలు తేలగానే 90 శాతం అణగారిన కులాలకు రాజ్యాధికారం కావాలని ఉద్యమాలు చేస్తారనే భయంతో ప్రభుత్వం కుల సర్వే ప్రక్కన పెట్టింది. ఈ సర్వే చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పెద్ద సామాజిక విప్లవాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం కాపాడాలని మహాత్మా జ్యోతి రావుపూలే, కార్పూరి ఠాకూర్,పెరియార్,పి.శివశంకర్‌ల ఉద్యమాలని పునరుజ్జీవింపజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శ్రీనివాస్‌సాగర్ అన్నారు. మనదేశంలో బిసిలుజీవిత కాలమంతా రాజకీయ నాయకులకు ఓటువేసే యంత్రాలుగా బతకాల్సిందేనా స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికి బిసిల జనాభాను లెక్కించేందుకు పాలకవర్గాలు ఎందుకు జంకుతున్నారన్నారు. బిసిల విద్య, ఉద్యోగ ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి సిఫార్సులు చేయాలంటేజనాభా లెక్కలు కావాల్సిందే పైగా ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు రిజర్వేషన్లకు పరిపాలన సౌలభ్యం కోసం కులాల వారిగా లెక్కలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్రాలు వెనుకబడిన తరగతులకు రాజ్యాంగ బద్ధమైన కుల గణనతో పాటు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించేంతవరకుఈబిసిల పోరాటంఆగదని శ్రీనివాస్‌సాగర్ హెచ్చరించారు.

## శనైశ్చరస్వామికి తిల, తైల అభిషేక పూజలు



**బిజినేపల్లి,జులై27 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి భక్తి శ్రద్ధలతో తిల అభిషే కాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు. వచ్చే ఆగస్టు 3వ తేదీ మాస శివరాత్రి, అమావాస్య తిథి ఉన్నందున భక్తులు స్వామివారిని విశేషంగా కొలవాలని, శనివారం ఆషాడమాస శివరాత్రి ప్రదోషకాలం సాయం త్రం వేళల్లోబ్రహ్మసూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితం ఉంటుందన్నారు. ఆగస్టు 4ఆదివారం ఆషాడ మాస అమావాస్య తిథి, పుష్య మి నక్షత్రం శనేశ్వరస్వామి వారి జన్మనక్షత్రమని, శనేశ్వరస్వామి వారిని పూజించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రిత్య ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వుల నూనె, జిల్లెడుపూలు, జమ్మి,జిల్లెడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించాలని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించనట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్,ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉమామహేశ్వర్, జయంత్,సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారిగా నరసింహులు

**బిజినేపల్లి,జులై27 ప్రభాతవార్త:** మండల పంచాయతీ అధికారిగా నరసింహులు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ కథలయ్య తెలిపారు. గతంలో మండలపంచాయతీ అధికారిగా పనిచేసిన రాములు నాయక్‌స్థానంలో శనివారంపదవి బాధ్యతలుచేపట్టినట్లు తెలిపారు. రాములు నాయక్‌ను తిమ్మాజిపేట ఎంపి ఈఓగా బదిలీ అయినట్లు తెలిపారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం వర్ధంతి

**బిజినపల్లి,జులై27 ప్రభాతవార్త:** గంగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంతరిక్ష శాస్త్రవేత్త అబ్దుల్‌కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు కొరివి శ్రీధర్ ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సక్సెస్ మీట్ అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్‌గా మారడమే మన జననం ఓ సాధారణమైనది కావచ్చుని మన మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేదిగా ఉండాలని కోరుకున్న వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలిఅనుకుంటే ముందు సూర్యుడిలా మండటానికి సిద్ధపడాలని కలలు కనండి కలలనుసాకారం చేసుకోండని అన్నారని అన్నారు. కార్యక్రమంలో రాజప్ప, అశోక్‌కుమార్, ఇందుమతి, ఊర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ ఉగ్రరూపం..

(మొదటి పేజీ తరువాయి)

750క్యూసెక్కులు సమాంతర కాలువకు 400 క్యూసెక్కుల వరదను విడుదల చేశారు. ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళను సంతరించుకున్నది. కర్ణాటక, ఆంధ్రా నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతున్నది. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో నారాయణపూర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. భారీగా వరద జలాలు దిగువకు వదులుతున్న నేపథ్యంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**867అడుగులకు శ్రీశైలం డ్యాం..**

జూరాల నుంచి 44 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి రాత్రి 9గంటల సమాచారం మేరకు 409591 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 867.00 అడుగులు, 130.0724 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. ఇదే స్థాయిలో వరద వస్తే మరో రెండు రోజుల్లో గేట్లు తెరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా తెలంగాణ, ఆంధ్రా రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు పోటీ చేయాలి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి



మాట్లాడుతున్న పద్మజారెడ్డి

**మిడ్జిల్, జులై27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరెందర్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు సర్పంచ్‌లుగా వార్డు మెంబర్లుగా, ఎంపిటిసిలుగా, జడ్పీటిసిలుగా పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్యేను గెలిపించుకునే అవకాశం ఉటుందని వారు తెలిపరు. వచ్చే టర్మలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అభ్యర్థులకు దిశ నిర్దేశంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి,మహిళా మోర్చా జిల్లాఅధ్యక్షుడు సాహత్‌రెడ్డి, మన్‌కీ బాత్ జిల్లా కన్వీనర్ పోతుల రాజేందర్‌రెడ్డి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్‌నాయక్, సీనియర్ నాయకులు రవిగౌడ్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వాసుదేవు, భాస్కర్, రాము, శేఖర్, నరేష్, భీమయ్య, గణేష్, శ్రీనునాయక్, మహేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సంక్షేమ రంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ అజయ్

**అమరచింత జులై 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఉపాధి హామీ పనికి 150 దినాలు పెంచి రోజుకు 400 కూలీ ఇస్తామని హామీ ఇచ్చిన బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలలకు బడ్జెట్ కేటాయించకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలేని వ్యసాయ కార్మికులకు ఏడాదికి 12,000 భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరాశకలిగించిందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు ఏడాదికి పెట్టుబడి సహాయం 15000 ఇస్తామని కౌలు రైతులకు హామీ ఇచ్చిన బడ్జెట్ నిరాశ పెట్టిందని అలాగే మహిళలకు 2500 ఇస్తామని ఎన్నికల మేని ఫేస్టోలో పెట్టిన మహిళలకు అన్యాయం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిచో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమలకు సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, శేఖర్ ,హనుమంతు, విజయ్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీకి ఐదు లక్షల కోట్లు కేటాయించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు

**గద్వాల, జులై 27 ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామి పథకానికి 5 లక్షల కోట్లు కేటాయించి,ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు .శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆసందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నదని,విమర్శించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌కు,నిధులతో కోత పెడుతున్నారని ,దీనివల్ల కూలీలకు ఉపాధి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఉపాధి దొరికిన కూలీలకు కనీస కూలీ వారి ఖాతాలలో జమ చేయడం లేదని,గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల తో కోత పెట్టడం అంటే సామాజిక న్యాయానికి పాతడరేయడమేనని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఎక్కువగా భూమి లేదని ,ఉపాధి హామీ పథకాం ద్వారా ఎంతో కొంత సాధికారత పొందుతున్న పేదలకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా కూలీలు ఇబ్బందుల పడే అవకాశం ఉందన్నారు .ఉపాధి కూలీలలో ఎక్కువగాఎస్సీ,ఎస్టీ ,బీసీ మైనారిటీ వర్గాలే పనిచేస్తున్నాయని,ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం పెరిగి అసమానతులకు దారితీస్తుందని అన్నారు .నిధులు కేటాయించకుండా కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా సంవత్సరాల తరబడి కూలీలకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కూలీలకు పని ప్రదేశాలలో కనీస ,మౌలిక,సదుపాయాలు కల్పించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి,ఏడాదికి ప్రతికూలికి 200 రోజులు పని కల్పించి కూలీలకు కనీస వేతనం రోజుకు 600 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చేస్తున్న ప్రతికూలికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు పద్మ,మేకల ఆంజనేయులు,నాయకులు రేపల్లె దేవదాసు జి.రాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి,వివిధ మండలాల కార్యకర్తలు రాజు రాఘవేంద్ర జయన్న,భాష సిద్దప్ప,నర్సింహ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ



అమరచింత జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ బృందం

**అమరచింత జులై 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పుతున్న పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో సిబ్బంది విఫలమయ్యారని ఆయన అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రం లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని ఉన్న పాఠశాల వంట సిబ్బంది రోజు విద్యార్థులకు పప్పు సాంబార్ ఇస్తున్నారని సిబ్బంది కూరగాయలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ మేను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు భోజనశాల లేక విద్యార్థులు ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేస్తున్నారని తక్షణమే అధికారులు విద్యార్థులకు భోజనశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే పాఠశాల క్లాస్ రూములలో చెత్తాచెదారం ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మండల ఎంఈఓ స్పందించి పాఠశాల గదులను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకి సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవినాష్, రమేష్, వినయ్, విజయ్, కార్తీక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు



**అయిజ జులై27,ప్రభాతవార్త:** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అక్షర ఉన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ యు.మహేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు .ఈ కార్యక్రమముల విద్యార్థులు చేసిన నృత్యాలు ,పోతరాజుల విన్యాసాలు ఆహుతులను ఎంతగానో ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడం మాసంలో జరిగే బోనాల పండుగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ ప్రజలు బోనాల పండుగలో పాల్గొని మొక్కులు తీర్చుకుని కృతజ్ఞతగా అమ్మవారిని వేడుకుంటారని వారు తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనం కుండను మోస్తూ తెలంగాణ జానపద నృత్యాలను ప్రదర్శిస్తూ వివిధ రూపాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు అందుకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు .విద్యార్థులు ఆచార సంప్రదాయాలు,తెలంగాణ విలువలపై అవగాహనతో ఉండాలన్నారు.ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో జరుపుకునే సంస్కృతి,సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగా అని,వర్షాకాలంలోవచ్చే రోగాల నుంచి ప్రజలను పిల్లాపాపలను, పాడిపంటలను,కాపాడాలని శక్తి స్వరూ పలు అయినటువంటి ,గ్రామ దేవతలను వేడుకుని నైవేద్యం సమర్పించే కార్యక్రమమే బోనంఅని తెలియజేశారు, తెలంగాణ సంస్కృతి,సంప్రతాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల ప్రిన్సిపాల్ యు.మహేందర్ తెలియజేశారు,కార్యక్రమంలో హెచ్ ఎం.వెంకటేష్,ఉపాధ్యాయులువర్మ, మాధవి, పీఈటీ, నరేష్ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు .

## అధికారులారా దృష్టి సారించండి: కాలనీవాసుల విజ్ఞప్తి



ఎస్సీ కాలనీలో కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**ఆత్మకూర్ జులై27 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎస్సీకాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కట్ట పడిపోయి కూలి ఎందుకు సిద్ధంగా ఉందని తద్వారా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు దయచేసి దృష్టి సారిం చాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కోసం గడిచిన రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కట్ట వర్షాలకు దెబ్బతిని కూలేందుకు సిద్దంగా ఉందనివిద్యుత్ కూలి పోయిన పక్షంలో ప్రమాదం పెద్ద ఎత్తున సంభవించే అవకాశం ఉందని దయచేసి ఇప్పటికైనా అధికారులు ఎస్సీ కాలనీపై దృష్టి సారించి ప్రమా దాన్ని నివారించాలనికాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.విద్యుత్ ట్రాన్స్ఫర్మర్‌కు మరో కట్టఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలనిఅటు అధికారులకు ఇటు ప్రజాప్రతి నిధులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన చర్యలు చేపట్టకపోవడంపట్ల కాలనీవాసులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలంవిద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కట్టకూలిపోయిన పక్షంలో మనుషులు ప్రణాలకు సైతం ప్రమాదంఏర్పడే అవకాశం ఉందని ఇప్పటికైనాస్పందించి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్‌కు నూతన కట్ట డౌన్లో నిర్మించి నియంత్రికను ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**మక్తల్, జులై 27 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి శరణప్ప కుమారుడు అంబ్రేష్ జన్మదినం సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు క్లబ్ అధ్యక్షుడు డివిచారి తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అంబదాస్‌రావు, రమేష్‌రావు, గవినోళ్ల జైపాల్‌రెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవి కుమార్‌గౌడ్, అజయ్ పాల్గొన్నారు.




రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

**తెల్కపల్లి,జులై 27 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాధికారి చంద్రుడునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందు సమయ పాలన పాటించాలని అన్నారు. అలాగే తెలంగాణ విద్యా శాఖ ప్రవేశపెట్టిన ఫేక్ రికగ్నైజేషన్ యాప్ నందు ప్రతిరోజు ఉదయం విద్యార్థుల హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం అందించిన విద్యార్థుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు తమ పాఠశాలలో తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యార్థులలో కనీస సామర్థ్యాలు పెంపొందించేలా బోధించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు, మండలనోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సుఖజీవన్‌రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఇద్దరు మృతి

కేసు నమోదు : ఎస్సై బి. నరేష్



మృతి చెందిన అమృత



మృతుడు పరశురాములు

**తెల్కపల్లి,జులై 27 ప్రభాతవార్త:** వివాహేతర సంబంధంతో ఉరి వేసుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మేడకు పరశురాములు (36) అదే గ్రామానికి చెందిన మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసి కుటుంబ కలహాలతో పరశురాములు భార్య పుట్టింటికి వెళ్లి మరల రాకపోవడంతో మనస్థాపానికి గురైన పరశురాములు శుక్రవారం అర్థరాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన దండు అమృత (41)ను కల్వకుర్తి మండలం రఘుపతిపేటకు చెందిన వ్యక్తితో వివాహం చేయగా అతని నుండి విడాకులు తీసుకున్న అమృత గౌరారం గ్రామం లోని తన తల్లివద్దనే కొంత కాలంగా ఉంటుంది. అమృతకు గ్రామానికి చెందిన మృతుడు పరశురాములుతో వివాహేతర సంబంధం కలిగి ఉండడంతో పరశు రాములు కుటుంబంలో కలహాలతో శుక్రవారం రాత్రి పరశురాములు ఉరి వేసు కుని మృతి చెందిన విషయంతెలిసిఅమృత శనివారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై బి.నరేష్ తెలిపారు. ఇరు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలి

**అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి అమరచింత విజయ్**



అమరచింతలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ వర్గీకరణ ధర్నా గోడపత్రిక విడుదల

**అమరచింత జులై 27 ప్రభాతవార్త:** వర్షాకాలం పార్లమెంటు సమావేశంలో ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి, అమరచింత విజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆగష్టు 5 న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగే ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పార్లముంటు సమావేశాల్లో బిల్లును ఆమోదించాలని ఉద్యమాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఎన్నికలలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని వాగ్దానం చేశారని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే ఎపార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఎస్సి వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగష్టు 5న జంతర్ మంతర్ దగ్గర జరిగే ధర్నాకు వేలాది మంది మాదిగ సోదరులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న, గోపాల్, కురుమన్న, శ్రీకాంత్, కళ్యాణ్, రాజన్న, అశోక్, జాన్సన్, చంద్రాయుడు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 29న ఎంబి హైస్కూల్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

**గద్వాల,జులై 27 ప్రభాతవార్త:** ఈనెల 29 సోమవారం నాడు ఎంబీ హైస్కూల్ యొక్క ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ జరగబోతున్నాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పూర్వపు విద్యార్థులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .మొదటి సంవత్సరం నుండి ఈ ఇప్పటివరకు చదివిన ప్రతి విద్యార్థిని , విద్యార్థులు అందరూ కూడా హాజరై ఈ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను జయప్రదం చేయగలరని అయన కోరారు .పూర్వ విద్యార్థులు ,ప్రస్తుత హెడ్మాస్టర్ యొక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ,కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరూ మీ స్నేహితులకు తెలియపరచి ఈ యొక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని కోరారు.ఆ సమావేశంలో పూర్వపు విద్యార్థులు నరేష్ ,చాంద్,బండారి ఆంజినేయులు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా తయారైన రోడ్లు

● రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు





గుంతల మయంగా రోడ్డు

**మహ్మదాబాద్,జులై 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నంచర్లగేట్ చౌరస్తా నుండి జూలపల్లి సైడ్ వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. చౌరస్తా నుంచి జూలపల్లి వెళ్లే జనాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు గాని బైకులపైన గాని వెళ్లాలంటే తలప్రాణం తోకకు వస్తుందని చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చౌరస్తా దగ్గర గుంతలలో నీళ్ల నిలవడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లలోకి దోమలు, ఈగలు వస్తున్నాయని చుట్టు పక్కల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం పట్ల ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఈ వర్షాకాలం పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. చౌరస్తా నుండి జూలపల్లి వరకు మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు పరిస్థితి ఇలాగే ఉందని బస్సు సౌకర్యం కూడా లేదని ప్రజలు వాపోతున్నారు.

## గద్వాల ఎమ్మెల్యేని కలిసిన జిల్లా వైద్యాధికారి



గద్వాల ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సిద్దప్ప

**గద్వాల, జులై 27 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని జిల్లా ఇంచార్జి వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప శనివారం కలిశారు. ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిహెచ్ఓ, రామకృష్ణ, ఎంపీఇహెచ్ఓ, నరేంద్రబాబు, డీపీహెచ్ ఇఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాల్యాతండాను సందర్శించిన ఎంఈఓ



**భూత్పూర్, జులై 27, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు వాల్యాతండా ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఎన్ నాగయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో శిక్షసప్త పేరిట విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న టీఎల్ఎంను ఎంఈఓ పరిశీలించారు. విద్యార్థులు నిర్వహిస్తున్న ఎకో క్లబ్‌లోని మొక్క లు, కూరగాయల మొక్కలను ఎంఈఓ నాగయ్య పరిశీలించారు. టీఎల్ఎం, ఎకో క్లబ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి చంచలను ఈ సందర్భంగా ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ ఠాగూర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

### ప్రమాదానికి నిలయంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు



పిచ్చి మొక్కలు, ముళ్లపొదల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు

**గద్వాల, జులై 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం లోని 18 వ వార్డులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. వార్డు ప్రజలతో పాటు వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకుడు, సామాజిక కార్యకర్త, టెంకాయల చంటి లు విలేకరులు తెలిపారు. దీని వల్ల రాత్రి సమయాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు, సమస్యలు వచ్చినప్పుడు లైన్మెన్లు అక్కడికి వెళ్లలేని స్థితి ఏర్పడిందని అంటున్నారు. వాటి లో విష, పురుగులు కూడా ఉండే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అంటున్నారు. అదేవిధంగా మూగజీవులు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మొలిచిన గడ్డి తినడానికి వెళ్లి ప్రమాదాల, బారిన పడే అవకాశాలు కూడా ఉన్నాయి. అని వార్డు ప్రజలు అంటున్నారు. కావున ఇట్టి పిచ్చి మొక్కలను తొలగించి లైన్ మెన్‌లకు స్వేచ్ఛగా వెళ్లేటట్లుగా చేయాలని గద్వాల విద్యుత్ శాఖ అధికారులను 18 వ వార్డు ప్రజలు, మన వార్డు, మన శుభ్రత, మన ఆరోగ్యం టీం సభ్యులు ద్వారా కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా...



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జులై27 ప్రభాతవార్త:** మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ ఈదమ్మబండ తాండకు చెందిన కొర్ర ముత్యాలీ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ రూ.5వేలు సమకూర్చడంతో యువసేన నాయకులు నరేష్ యాదవ్, మల్లేష్‌ల చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలునాయక్, మణిపాల్, శివనాయక్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన జిల్లా పరిషత్ అధికారులు



**గద్వాల, జులై 27 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ జడ్పి సీఈఓగా బాధ్యతలు తీసుకున్న భాగ్యలక్ష్మి, జడ్పీ సీఈఓ కాంతమ్మలు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డిని కలిశారు. మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. అదే విధంగా కేటీదొడ్డిఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నఆంజనేయరెడ్డి, ఎంపీవో చెన్నయ్య, మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిందంజరిగిందని సీఈఓ కాంతమ్మతెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీడీఓ చెన్నయ్య, ఎంపీవో కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

**కొత్తకోట, జులై27 ప్రభాతవార్త:** మదనాపురం మండలం దంతనూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణరెడ్డి, కవితలు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామ నాయకులు శాలువా పూలమాలలతో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించి మా గ్రామానికే సూపరిచితులైన మీరు బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని అన్నారు. మీలాంటి ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసిన విద్యార్థుల భవిష్యత్ బాగుపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. నాగరాజుగౌడ్, నాగన్న, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టాలి

■ రాష్ట్ర బిజెపి నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి



సమావేశానికి హాజరైన బిజెపి కార్యకర్తలు

**ఆత్మకూర్ జులై 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పాలనపై దృష్టి సారించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలను బిజెపి కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్తల్ నియోజకవర్గ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని తిప్పడం పల్లి గ్రామంలోని జరిగిన బిజెపి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చెయకుండా కాలయాపన చేస్తూ కేంద్రం పై అనవసర ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధులను పక్కదారి పట్టించడమే కాకుండా ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుటిలయ వ్యక్తం చేస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్న విషయాన్ని గానీ వివిధ సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వాటాను ప్రజలకు చెప్పకుండా మభ్య పెడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు గత శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి అందించిన విజయాన్ని కార్యకర్తలు సూర్తిగా తీసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను ప్రవేశం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో సంక్షేమానికి నిధులు కేటాయించకుండా కేవలం ఋణమాఫీ పథకం గూర్చి ఆర్భాటం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలిగా విజయం సాధించిన డీకే అరుణ నేతృత్వంలో మక్తల్ నియోజకవర్గం సాధించాల్సి న పనులు బిజెపి యుద్ధ ప్రాతిపదికన చేపడుతుందని ఈ విషయంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి ప్రజలకు చైతన్యవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి మక్తల్ నియోజకవర్గంఅసెంబ్లీ కన్వీనర్ రేచీతల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు భీమ్‌రెడ్డి వనపర్తిజిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మరాఠీఅశోక్‌కుమార్ ఆత్మకూరుమండలం పార్టీ అధ్యక్షులు రాజు విష్ణువర్ధన్‌రెడ్డి మండలప్రధాన కార్యదర్శి ఎలన్న నాయకులు, లక్ష్మీ కాంత, ముదిరాజ్‌రాము పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే జీఎంకు వినతి



రైల్వే జీఎంకు వినతిపత్రం ఇచ్చిన సీనియర్ సిటీజన్ ఫోరం బృందం సభ్యులు

**గద్వాల, జులై 27 ప్రభాతవార్త:** దక్షిత మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం గద్వాల రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కే మోహన్‌రావు, రాష్ట్ర మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు అచ్చన్నగౌడ్‌లు కలసి వినతి పత్రం అందజేస్తూ, నీతి అయోగ్ ద్వారా గద్వాల రైల్వే స్టేషన్ ఆధీనంలో ఉన్న120 ఎకరాల స్థలములో ఒక మెడికలహ్ కాలేజీ, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం చేస్తే ఇక్కడ ప్రజలకే కాకుండా రాయచూర్ డివిజన్, గుంతకల్ డివిజన్ మహబూబ్‌నగర్ డివిజన్ సౌకర్యార్థంతో పాటు ఇక్కడిప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గద్వాల జోగులాంబ జిల్లా అభివృద్ధి పథంలో నడు స్తుంది. కనుక 187 కిలోమీటర్ వద్ద మేళ్లచెరువు గ్రామం దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి వేస్తే ఔటరహ్ రింగ్‌రోడ్డుకు ఆస్కారం ఉందన్నారు. ఎర్రవల్లి నుంచి రాయచూర్, ఐజ నుంచి మంత్రాలయం తదితర ప్రదేశాలకు రవాణా సౌకర్యము ఇటుకర్ణాటక అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మెరుగు పడుతుందని విన్నవించగ, వారు సానుకూలంగా స్పందించిపై అధికా రులకు తెలుపుతామన్నారు. అందులో పొందుపరిచిన అంశము రైల్వే బోర్డుకు కూడా తెలిపే ప్రయతన్నం చేస్తానని హామీఇచ్చారు అన్నారు. అదేవిధంగా గద్వాల జంక్షన్ ఇప్పటికే కాదు రాజుల సంస్థానం ఉన్నప్పుడే గద్వాల జంక్షన్‌గా ఏర్పడిందన్నారు. ప్రస్తుతము చాలాఎక్స్ప్రెస్ రైలుఇక్కడి నుంచి ట్రైన్స్ కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే అన్ని రైళ్లు ఇక్కడ ఆపాలని బోర్డు దృష్టిలోతేవాలని సరితా తిరుపతయ్య మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇచ్చార్జి వినతి పత్రాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్పీ అచ్చన్నగౌడ్ ఆమె తరపున జనరల్ మేనేజర్‌కి అందజేశారు. దానికి వారు సానుకూలంగా స్పందించినాడు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

■ బిజేపి నాయకులు



**ఇటిక్యాల జులై 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే ప్రజలకు అమలు చేయాలని బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అబ్దుల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఉదండాపురం గ్రామంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు తిమ్మారెడ్డి నివాసంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా పోటీ చేసేందకు సిద్దంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ప్రజలకు ఎలాంటి ఉపమోగం లేదన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు 6 గ్యారెంటీలలో అందులో ప్రతి మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పినా అందులో బడ్జెట్ లేదని అలాగే వృద్ధాప్య వితంతు వికలాంగుల పింఛన్లు పెంపు మాట లేదని రైతులకు 2 లక్షల రుణమాఫీ లేదని అంతేకాక రైతు భరోసా పథకం కింద రైతులకు మాత్రం జూన్ నెలలో ఇవ్వాల్సి ఉన్న జులై ముగుస్తున్న కూడా రైతు భరోసా, అలాగే కౌలు రైతులు కూడా రైతు భరోసా ఇస్తామని .500 కు సబ్సిడీ గ్యాస్ సహాయం అందలేదని గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ చేసిన పనులను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి కూడా ఒక పార్టీ నుండి గెలిచిన వారిని మరో పార్టీలోకి చేర్చుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గాలి వదిలేసిన పార్టీకి త్వరలో జరిగు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఆ విధంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవిందు, బూత్ అధ్యక్షులు కళ్యాణ్ కృష్ణ, మహేశ్, శివ, వెంకటేశ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



సీఎం సభ స్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జులై 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పోలీస్ ఐజీ సత్యనారాయణ, డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్‌లు కొట్ర చౌరస్తాలో మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమం, అనంతరం పట్టణంలో బహిరంగ సభ కార్యక్రమాల్లో మొట్ట మొదటి సారి సీఎం హోదాలో రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను నిర్వహించాలని, దానికి సంబంధించిన భద్రత ఏర్పాట్లు వాళ్ల పరిశీలించి తగు సలహలు, సూచనలు చేశారు. వారి వెంట పలు శాఖల అధికారులు, పోలీస్ అధికారులుసిబ్బంది, స్థానికనాయకులు పాల్గొన్నారు.

## రైతులు లాభసాటి సేద్యం చేసేందుకు సూచనలు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సరిపోల్చి చూశారు. అనంతరం పాన్‌గల్ మండలం అన్నారం గ్రామం చేరుకొని ఎక్కడ రైతులతో వ్యవసాయ విస్తీర్ణాధికారి క్రాప్ బుకింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. బాలయ్య రైతు తన 4 ఎకరాల పొలంలో వరి సాగుచేయడాన్ని క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలి:** పాన్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. రిజిస్టర్లు పూర్తిస్థాయిలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గర్భిణీ మహిళకు మొదటి త్రైమాసికంలోనే ఎ.ఎన్.సి పరీక్షలు చేసి ఆన్లైన్ తో పాటు రిజిస్టరులో నమోదు చేయాలని, సుమారుగా ప్రసవం జరిగే తేదీలను సైతం నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎంతమంది ఒ.పి లు వస్తున్నారు, టి.హబ్ వాహనం ఎన్ని గంటలకు వస్తుంది, రక్త పరీక్షల రిపోర్టు ఎప్పుడు ఇస్తున్నారు. వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిలువలు పరిశీలించి ఏమైనా లోటు ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి:** పాన్‌గల్ మండలం అన్నారం తాండాలో ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనిలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకార్ రెడ్డి, ఏ.ఈ.ఓ లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఎస్పి



**వనపర్తి ప్రతినిధి జులై 27 ప్రభాతవార్త:** జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, కలెక్టర్ ఆదర్శ సురభి, ఐఏఎస్ ని శనివారం నాడు కలెక్టరేట్ కార్యాలయం లో పుష్ప గుచ్చం అందించి మార్యద పూర్వకంగా కలిశారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, ఐ.పి.ఎస్ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఐఏఎస్‌ని కలెక్ట రేట్ కార్యాల యంలో పుష్ప గుచ్చం అందించి మార్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నేరాల నియంత్రణ జరిగేలా సమిష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా అన్నారు. ఇరువురు అధికారులు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు.

## సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

అధికారిగాఉంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు ప్రయాణించే వెంబడి అవసరమైన బారికేడ్లను ఆర్అండ్‌బీ అధికారులు, శానిటేషన్, పచ్చదనం, బయో టాయిలెట్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చూసుకోవాలన్నారు. కొట్ర వద్ద దివంగత మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి విగ్రహ ప్రారంభం, బహిరంగ సభ స్థలం వద్ద విధులు నిర్వ హించే అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా సీఎం పర్యటన విజయవంతంగాసాగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఏ అధికారికి ఎక్కడ ఏ బాధ్యతలు అప్పగిం చారో ఆ అధికారి బాధ్యతల్లో పూర్తి స్థాయి నిమగ్నమై ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వర్తిం చేందుకు అధికారులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రాఘునాథ్, రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్‌లో హెలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతకు ముందు కొట్ర వద్ద దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహఏర్పాట్లు, బహిరంగ సభవేదిక ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిం చారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అదనపు ఎస్పీ భరత్, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం వర్ధంతి

**కొత్తకోట జులై27 ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి, బహుముఖ ప్రజాశాలి, ప్రముఖ శాస్త్రవేత్త స్వర్గీయులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం కొత్తకోట పట్టణంలోని గ్రంథాలయంలో వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, అదేవిధంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ గాదం రాని పరమేష్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి తాజ్, ఆశన్న ముదిరాజ్, బాల్ రెడ్డి, రసూల్, వెంకటేష్, నరేష్, మస్తాన్, హైమద్, చందు, ఫరూక్, దొరస్వామి, సుధీర్ పాల్గొన్నారు.

## వెల్కిచర్లలో డ్రైనేజీ కాల్వలో పడి మహిళ మృతి

**భూత్పూర్, జులై 27, ప్రభాతవార్త:** కాలు జారి డ్రైనేజీ కాల్వలో పడి మహిళ మృతి చెందిన సంఘటన శనివారం భూత్పూర్ మండలం వెల్కిచర్లలో చోటు చేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం వెల్కిచర్ల గ్రామానికి చెందిన కుర్వ సుబ్బారి నాగమ్మ(45) శుక్రవారం రాత్రి బజారు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి ఇంటి ముందర ఉన్న డ్రైనేజీ కాల్వలో ప్రమాదవశాత్తు కాలు జారి పడగా, నాగమ్మకు తలకు, ముఖానికి బలమైన రక్త గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన నాగమ్మను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధానా సుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతురాలు కుమారుడు. సుబ్బారి జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎంవిఎస్ కళాశాలలో స్వచ్ఛ సర్వేక్షన్

మొదటి పేజీ తరువాయి భాగం..

సూచించారు. పరిసరాలు శుభ్రంగా లేకపోయినా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోయినా డయేరియా, మలేరియా లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో యువత నేటి నుంచి మేమే కాకుండా మా పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుతామని సంకల్పం తీసుకోవాలన్నారు. అనంతరం ఎన్సీసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరించారు. తదనంతరం కళాశాల ఆవరణలో శుభ్రపరిచి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షబ్బీర్అహ్మద్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజురాణి, గంజి వెంకట్రాములు, లక్ష్మణ్‌నాయక్, ఎమ్మెస్ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్, ఎన్సీసి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉట్టి పడుతున్న తేజస్సు... జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహం

మొదటి పేజీ తరువాయి భాగం..

1200 కిలోల బరువు, 10 అడుగుల ఎత్తులో తయారు చేశారు. క్యాంస విగ్రహానికి జైపాల్‌రెడ్డి వాడిన చేతి కర్రలు, చేతికి వాడిన గడియారంతో పాటు మరికొన్ని వస్తువులపై పరిశోధనలు చేసి తయారు చేశామన్నారు. బౌద్ధ ఫిలాసఫీ నమ్మిన వ్యక్తి జైపాల్‌రెడ్డి కావడంతో ఆయన హృదయంపై బౌద్ధ చక్రాన్ని అమర్చినట్లు తెలిపారు. మహాత్మాగాంధీని, నెహ్రూలను ఆదర్శంగా తీసుకొని రాజకీయ జీవితం కొనసాగించిన జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ చేతి కర్రలపై చెరక(రత్నం), గులాబి నమూనాలను చిత్రీకరించారు. ఎంతో తేజస్సు వంతంగా జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహాన్ని తయారు చేశామన్నారు. కొట్ర చౌరస్తాలో సూదిని జైపాల్‌రెడ్డి క్యాంస విగ్రహ ఏర్పాటుతో సూదిని జైపాల్‌రెడ్డి జంక్షన్‌గా మారుబోతున్నది. గత వారం రోజుల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలతో పాటుఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించి ప్రారంభానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## కల్తీ మసాలాలు..కాలం చెల్లిన సరుకులు!

(మొదటి పేజీ తరువాయి)

దట్టించి మరుసటిరోజు వాడుతున్నారు. బిర్యానీలో, వెంట్రుకలు వస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఈ జాబితాలో చిన్న హోటళ్లు నుంచి బడా హోటళ్ల నిర్వాహకులు ఉంటున్నారు. తరచుగా 10 పైగా ఫిర్యాదులు ఇలాంటివే ఎక్కువగా వస్తున్నాయి. మెరుగైన సేవలు, ఆరోగ్య ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు కల్తీరాయిళ్ల భరతం పట్టాలని నిర్ణయించింది.

**ఫంగస్ ఉన్న ఆహార పదార్థాలు:** మంజునాథ్ బేకరి, అభిరుచి రెస్టారెంట్, అక్షయ రెస్టారెంట్ వేనీలా మిల్క్ సెంటర్ తనిఖీలు నిర్వహించారు. పలు పదార్థాలు తనిఖీ చెయ్యగా లిక్విడ్ కారామెల్ కలర్, వంటి ఆహార పదార్థాలు పాడైనట్లు గుర్తించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లేబులింగ్ నిబంధనలకు పాటించడం లేదని బ్రెడ్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిల్వ చేసే ప్రాంతంలో బొద్దింకలు ఉన్నట్లు గుర్తించారు. రిఫ్రిజిరేటర్ లోపల నిల్వ చేయబడిన పదార్థాల్లో ఫంగస్ ఉన్నట్లు తేల్చారు. కొత్తకోట రోడ్ లోని అభిరుచి హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. కిచెన్ ప్రాంగణంలో పలు వస్తువులను చూసి వీటన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలి అని అక్కడ ఉన్నటువంటి ప్లాస్టిక్ బకెట్లు వస్తువులను ఉన్నట్లు గుర్తించారు. వంటగదిలో దొరికినకాలం చెల్లిన డాల్డాప్యాకెట్లు కుళ్లిపోయిన ఆహారపదార్థాలను డస్ట్‌బిన్‌లో పడవేశారు. అక్కడ ఉన్న కొన్ని ఆహార పదార్థాలను సేకరించారు. ఆహారనాణ్యత ప్రమాణాల విషయంలోఅనుమానాలుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులనుసంప్రదించాలని ఈసందర్భంగా ఫుడ్‌సేఫ్టీ అధికారి నీలిమ కోరారు.

**అధికారులు తనిఖీలు చేపట్టిన హోటల్స్, బేకరీలు...** ఈ నేపథ్యంలోనే గడచిన రెండు నెలలుగా నిబంధనలకు అతిక్రమించి వ్యాపారాలు చేస్తున్న హోటళ్లు, పాల షాపులో కిరాణా షాపులను తనిఖీలు జరిపాము పలు షాపులపై జరిమానా విధించాం పైగా వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకున్నాం. అత్యధికంగా పేరొందిన హోటళ్లు, బేకరీలో ఉండడం ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని హోటళ్లో రెస్టారెంట్లపై, బేకరీలపై తనిఖీలు చేపడతామని ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ తెలిపారు. ఈ యొక్క తనిఖీలో అధికారులు పాల్గొన్నారు.




అభిరుచి హోటల్ తనిఖీ చేస్తున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ

